**Andhra Jyothi**

# ఉద్యోగ బాధ్యతలను సమర్థంగా నిర్వహించాలి: ఈటల

**ఆంధ్రజ్యోతి, హైదరాబాద్:** ఉద్యోగ బాధ్యతలనూ సమర్థంగా నిర్వహించాలని ఆర్థిక, ప్రణాళిక శాఖ మంత్రి ఈటల రాజేందర్ అర్థగణాంకశాఖ ఉద్యోగులకు సూచించారు. ప్రపంచ బ్యాంకు నిధులతో ఖైరతాబాద్‌లో అర్థగణాంకశాఖ నిర్మించిన గణాంక భవన్‌ను సోమవారం మంత్రి ఈటల రాజేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల ప్రణాళిక, గణాంక అధికారులకు ఈటల ట్యాబ్‌లను అందజేశారు. రాష్ట్ర సామాజిక ఆర్థిక సర్వే తెలుగు అనువాదాన్ని ఆయన విడుదల చేశారు. హరితహారంలో భాగంగా నాటిన మొక్కల పోషణకు సంబంధించి తెలంగాణ రాష్ట్ర రిమోట్ సెన్సింగ్ అప్లికేషన్ సెంటర్(టీఆర్‌ఏసీ) ఏర్పాటు చేసిన యాప్‌నూ ఈటల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రణాళికాశాఖ ముఖ్యకార్యదర్శి బీపీ ఆచార్య, బీజేపీ శాసనసభాపక్ష ఉపనేత చింతల రాంచంద్రారెడ్డి, టీఆర్ఎస్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు ఏకే గోయల్, జీఆర్ రెడ్డి, టీఎన్‌జీవో నేత దేవీప్రసాద్ పాల్గొన్నారు.